శిల్పారామంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాలలో గంగిరెద్దుల విన్యాసాలు

హైదరాబాద్ వార్త

ఆకట్టుకున్న కైట్ ఫెస్టివల్

పరేడ్ గ్రౌండ్‌లో కనువిందు చేస్తున్న విదేశీ గాలిపటాలు

తగ్గని చైనా మంజా..!

-మాంజా చుట్టుకుని కోసుకుపోయిన ఏఎస్సై గొంతు

-అల్మాస్‌గూడలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త

నగరంలో వాహనదారులు,పక్షుల ప్రాణాలు బలితీసుకుంటున్న చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై జోరుగా సాగుతోంది. పోలీసులు హెచ్చరిస్తున్నా నిషేధిత చైనా మంజా వాడకం మాత్రం తగ్గడం లేదు. సంక్రాంతి నేపథ్యంలో వరుస మాంజా ప్రమాదాలు.. వాహనదారులను భయాందోళనకు గురిచేస్తున్నాయి.పండుగ వేళ మంగళవారం నిషేధిత చైనా మాంజా కారణంగా నగరంలో మరో ఇద్దరు తీవ్ర గాయపడ్డారు. తాజాగా ఉప్పల్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా తగలడంతో ఏఎస్సై నాగరాజు గొంతు కోసుకుపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావమైన ఏఎస్సైని వెంటనే ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్ స్వరూప్ నగర్‌లో ఉంటున్న నాగరాజు నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. ఎగ్జిబిషన్ డ్యూటీ కోసం ఉప్పల్‌లోని తన ఇంటి నుంచి బయల్దేరిన నాగరాజు సోమవారం సాయంత్రం బయల్దేరాడు. అదే సమయంలో పతంగుల చైనా మాంజా ఆయన మెడకు చుట్టుకుని గొంతు కోసుకుపోయింది. దీంతో తీవ్ర గాయమై.. రక్తస్రావం జరిగింది. ఇది గమనించిన స్థానికులు ఆయన్ను హుటాహుటిన ఎల్బీనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. అల్మాస్‌గూడ ప్రధాన రహదారిపై రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యాదమ్మ (70) అనే వృద్ధురాలి కాలికి చైనా మాంజా కాలికి చుట్టుకుంది. ఈ ఘటనలో ఆమె కాలు తీవ్రంగా కోసుకుపోయి భారీగా రక్తస్రావం జరిగింది. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వృద్ధురాలిని సమీపంలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

చైనా మంజా తగలడంతో గాయాఐన ఏఎస్సై నాగరాజు

ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. నిషేధిత చైనా మాంజా వినియోగం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతున్నప్పటికీ, ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అంతకు ముందు గచ్చిబౌలి నుంచి హఫీజ్‌పేటకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న చైతన్య అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చేతికి మాంజా చుట్టుకోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో అయన చేయి తెగింది. గమనించిన స్థానికులు వెంటనే బాధితుడిని మాదాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే, చైనా మంజాను ప్రభుత్వం నిషేధించినప్పటికీ, అవగాహన లోపంతో కొందరు వినియోగిస్తుండటంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో మాంజా తెగి రోడ్లపై గాలిలో వేలాడుతూ వాహనదారులకు ముప్పుగా మారుతోంది. చైనా మంజా కారణంగా గతంలో పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారు.

చైనా మంజాపై సిపి సజ్జనార్‌కు హెచ్ఆర్‌సి నోటీసులు...

చైనా మాంజా వినియోగంపై నగర సీపీ సజ్జనార్‌కు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. చైనా మాంజా వినియోగించకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో రిపోర్టు ఇవ్వాలని ఆదేశించింది. పతంగులకు చైనా మాంజా వినియోగం మనుషుల ప్రాణాలు తీస్తున్న క్రమంలో పలువురు అడ్వకేట్‌లు మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న హెచ్ఆర్‌సి ఫిబ్రవరి 26లోగా మాంజా వినియోగంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో రిపోర్టు ఇవ్వాలని సీపీ సజ్జనార్‌ను ఆదేశించింది.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యాదమ్మ

పతంగుల ఎగురవేతకు చైనా మాంజా వినియోగంతో అటు పక్షులు, ఇటు మనుషుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. గత పది రోజులుగా చైనా మాంజా కారణంగా కొందరు ప్రాణాలు కోల్పోగా.. మరి కొందరు తీవ్రంగా గాయపడ్డారు.

చైనా మాంజాతో బైకర్స్‌కి, పక్షులకు ప్రాణాపాయం ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. చైనా మాంజా వినియోగంతో ప్రమాదాలు పెరుగుతున్న క్రమంలో నగరంలో కఠిన చర్యలు అమలు చేస్తున్నారు. చైనా మాంజా అమ్మకం, వాడకంపై జీరో టోలరెన్స్ విధానాన్ని అమలు చేస్తున్నారు. లక్షల విలువైన చైనా మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బతుకమ్మ కుంటలో ఎగిరిన పతంగి

-వేడుకల్లో పాల్గొన్న విహెచ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్

గాలిపటం ఎగరవేస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, వి.హనుమంతరావు తదితరులు

హైదరాబాద్, జనవరి 13,ప్రభాతవార్త:

అంబరపేటలోని బతుకమ్మకుంటలో ఎగిరిన పతంగులు ఇంద్రధనుస్సు తలపించాయి. ఒకదానితో ఒకటి పోటీ పడి నింగివైపు దూసుకెళ్లిన పతంగులను చూసి పిల్లలు కేరింతలు కొట్టారు. బతుకమ్మ కుంట చెంత మాజీ ఎంపి వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ హాజరై విహెచ్‌తో కలసి గాలిపటాలు ఎగురవేశారు. దీంతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఆక్రమణలు తొలగించి హైడ్రా రూపొందించిన బతుకమ్మ కుంటతో ఇక్కడ వాతావరణం మారిపోయిందని చెబుతూ స్థానికులు మిఠాయిలు తినిపించుకున్నారు. మహిళలతో పాటు స్థానికులు హైడ్రా కమిషనర్ ను కలసి బతుకమ్మ చెరువును పునరుద్ధరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉదయం, సాయంత్రం చెరువు చుట్టూ వాకింగ్ చేస్తున్నామని తెలిపారు. మా ఆరోగ్యాలు మెరుగవుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. బతుకమ్మ కుంటాను అభివృద్ధి చేసిన ప్రభుత్వానికి, హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు.

సౌకర్యాలు పెంచుతాం : రంగనాథ్

చెరువు చెంత మహిళలు, చిన్నారులు వినియోగించేలా వ్యాయామ పరికరాలను సమకూర్చుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వృద్ధులు సేదదీరేలా మరిన్ని కుర్చీలు ఏర్పాటు చేస్తామని మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. ఇక్కడ సెక్యూరిటీ సిబ్బందికి కూడా విశ్రాంతి గదులు నిర్మిస్తామన్నారు. హైడ్రా అభివృద్ధి చేసిన చెరువు చెంత స్థానికులు పెద్దఎత్తున సేదదీరడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరిందని అన్నారు. నగరవ్యాప్తంగా మరిన్ని చెరువుల అభివృద్ధి చేయాలని ప్రభుత్వం తలచిందన్నారు. మొదటవిడత హైడ్రా చేపట్టిన 6 చెరువులలో ఇప్పటికీ బతుకమ్మ కుంట ప్రారంభం అవ్వగా మిగతా 5 చెరువులు ఒకటి రెండు నెలల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. మరో 14 చెరువులు ఈ ఏడాది కొత్తగా చేపడుతున్నామన్నారు. హైడ్రా అభివృద్ధి చేసిన చెరువుల చెంత పండగ వాతావరణం నెలకొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వి. హనుమంతరావు గారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ ఎంతో సాహసోపేతంగా చేస్తోందన్నారు. ఆక్రమణలు తొలగించి చెరువులను అభివృద్ధి చేయడం సాధారణ విషయం కాదన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, పిసిసి కార్యదర్శి శంభు లక్ష్మీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు, సిపిఎం నాయకుల మహేందర్, హైడ్రా అధికారులు తిరుమల్, ఉమామహేశ్వర రావు, ఇన్స్పెక్టర్ బాలగోపాల్ తదితరులు పాల్గొన్నారు

రైల్వే ఆర్‌యుబి శంకుస్థాపనలో బిజెపి,బిఆర్ఎస్ మధ్య రచ్చ

వేదికపై ఎంపి ఈటల, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిల వాగ్వాదం -అగ్గి రాజేసిన ఎమ్మెల్యే ప్లెక్సీ

వేదికపై ఎంపి, ఎమ్మెల్యేలు

బిజెపి, బిఆర్ఎస్ నేతలు మధ్య వాదోపవాదాలు

అల్వాల్, జనవరి 13 ప్రభాతవార్త: రైల్వే ఆర్‌యుబి శంఖుస్థాపన రచ్చగా మారింది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు కొట్టుకునే పరిస్థితికి రావడం, సభా వేదికపై ఎంపి ఈటెల, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు మధ్య వాగ్వివాదం చర్చాంశనీయంగా మారింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వర్గీయులు ఏర్పాటు చేసిన ప్లెక్సీ అలజడికి కారణంగా మారింది. అల్వాల్, మచ్చబొల్లారం ఆర్‌యుబి శంఖుస్థాపన కోసం రైల్వే శాఖ పెద్ద ఎత్తున సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసింది. రైల్వే ఉన్నతాధికారులుతో పాటుగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఆర్‌యుబి నిధులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మంజూరు చేయించారని పేర్కొంటూ ఏర్పాటు చేసిన ప్లెక్సీ బిజెపి శ్రేణులలో ఆగ్రహాన్ని తెప్పించింది. సభా ప్రాంగణంలో ఇదే విషయం మీద ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వాదనలకు దిగారు. కేంద్రం 6.60 కోట్లు ఆర్‌యుబి కోసం కేటాయించగా ఎమ్మెల్యే తన గొప్పగా చెప్పుకుంటున్నారని బిజెపి నేతలు ఆరోపించారు. మచ్చబొల్లారం ఆర్‌యుబి నిర్మాణం కోసం పలు దఫాలుగా రైల్వే ఉన్నతాధికారులు చుట్టూ ఎమ్మెల్యే తిరగడం వలనే చలనం వచ్చిందని బిఆర్ఎస్ వాదనకు దిగింది. ఒకానొన సందర్భంలో ఇరు వర్గాలు కొట్టుకునే పరిస్థితికి రాగా పోలీసులు సకాలంలో స్పందించి వారిని చెదర గొట్టారు. ఎంపి ఈటెల, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు వేదికపై వాదనలకు దిగారు. ఆర్‌యుబికి సంబంధించిన నిధులు కేంద్రానివని ఈటెల గట్టిగా వాదించారు. సభా వేదికపై నుంచి ఎంపి ఈటెల వెళ్ళి పోవడానికి ప్రయత్నించగా రైల్వే అధికారులు వారించారు. సభా వాతావరణం సద్దుమణిగిన తరువాత ఇరువురు నేతలు ప్రసంగంలో కొంత మార్పు కనిపించింది. రాష్ట్ర ప్రభుత్వం తరుపున కావాల్సిన ఎన్ఓసిలు కోసం అహర్నిశలు శ్రమించానని ఎమ్మెల్యే మర్రి పేర్కొన్నారు.

సోషల్ మీడియా నాయకుడిని కాదు : ఎంపి ఈటెల

సోషల్ మీడియాలో కనిపించాలని లేదా ప్లెక్సీలు వేసుకోవాలనే తత్వం నాది కాదని ఎంపి ఈటెల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానన్నారు. రాజకీయాలు ఉండాలని కాని అవి మితిమీర వద్దని పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.

తనకు క్రెడిట్ అవసరం లేదు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఆర్‌యుబి నిర్మాణానికి సంబంధించి తన కష్టం ఏమిటనేది ప్రజలకు తెలుసని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తనకు క్రెడిట్ అవసరం లేదని ప్రజలకు మేలు జరిగితే చాలని తెలిపారు. రాజకీయాలు పక్కన పెడితే ఎంపితో భవిష్యత్తుతో ఎటువంటి విభేదాలు లేకుండా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గాన్ని రైల్వే చక్ర బందం నుంచి విడిచిపించడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిజిఎం సంతోష్ కుమార్ వర్మ, సిపిఆర్ఓ రశీధర్, డిజిఎం జనరల్ ఉదయ్ నాధ్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్ బిజెపి నేతలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలు జరిగితే తప్ప కదలికలేదా?

-బుద్వేల్‌లోని ప్లాస్టిక్ గోదాంలో అగ్నిప్రమాదం

అత్తాపూర్ జనవరి13 ,ప్రభాతవార్త : ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్లాస్టిక్ గోదాం, కంపెనీలపై అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలో ఎక్కడో ఒక్క చోట నిత్యం అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదం జరిగినప్పుడు అధికారులు హడావిడి చేస్తూ వదిలేస్తున్నారు. మంగళవారం రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధి లోని కిస్మాత్ బ్రిడ్జి దగ్గర ఉన్న ఓ ప్లాస్టిక్ రిసైక్లింగ్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దింతో మంటలు ఎగిసిపిడి దట్టమైన పొగలు అలుముకోవడంతో వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకోచ్చారు. దింతో పెనుప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు.

ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదు : స్థానికులు

బుద్వేల్‌కు సమీపంలో కిస్మాత్‌పూర్ బ్రిడ్జి పక్కన నిర్వహిస్తున్న ప్లాస్టిక్ గోదాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోయారు. ప్లాస్టిక్ పరిశ్రమ నిర్వాహకుల వల్ల కాలుష్యం దెబ్బతింటుందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అధికారుల అండతోనే నిర్వాహకులు రెచ్చిపోతున్నారని ఆరోపించారు.

ఎలాంటి అనుమతులు లేవు : డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి

అగ్నిప్రమాదం జరిగిన ప్లాస్టిక్ గోదాంకి ఎలాంటి అనుమతులు లేవని వెంటనే నోటిసులు ఇచ్చి గోదాంపై చర్యలు తీసుకుంటామని డిసి సురేం దర్ రెడ్డి తెలిపారు. అధికారులతో చర్చించి గోదాంను తొలగిస్తామని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఎవ్వరైన కంపెనీలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గృహజ్యోతి లబ్దిదారులకు 'భట్టి' లేఖ

-ఇంటింటికీ వెళ్లి అందజేస్తున్న విద్యుత్ అధికారులు

-గ్రేటర్‌లో దాదాపు 11.38లక్షల లబ్దిదారులు

హైదరాబాద్,జనవరి 13,ప్రభాతవార్త:

నార్సింగిలో లబ్ధిదారులకు లేఖ అందజేస్తున్న రంగారెడ్డి జోన్ ఛీఫ్ ఇంజనీర్ పాండ్యానాయక్ తదితరులు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం దాదాపు రెండేళ్లుగా విజయవంతంగా అమలవుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తోంది. ఈపథకం ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను చాటిచెప్పేందుకు, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గృహ జ్యోతి లబ్దిదారులకు వారి పేర్లతో వ్యక్తిగతంగా లేఖలు రాశారు. ఈ లేఖలను టిజిఎస్‌పిడిసిల్ అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దాదాపు 11 లక్షల గృహ జ్యోతి లబ్ధిదారులకు ఈ లేఖలు పంపిణీ చేస్తున్నారు. లేఖలలో ప్రతి వినియోగదారుడి పేరు, సర్వీస్ నంబర్ పొందుపరిచి ఉచిత విద్యుత్ వల్ల వినియోగదారులకు ఆదా అవుతున్న మొత్తాన్ని పిల్లల చదువు, ఆరోగ్యం, కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని, అలాగే, ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన ఆర్థిక భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరిస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నార్సింగిలో రంగారెడ్డి జిల్లా సిఈ పాండ్యా నాయక్ నేరుగా వినియోగదారుల వద్దకు వెళ్ళి లేఖలు పంపిణీ చేశారు.

వినియోగదారుల హర్షం..

గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ పేరుతో వ్యక్తిగత లేఖ రాయడం, అదీ అధికారులు స్వయంగా ఇంటికి వచ్చి అందజేయడం పట్ల వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నాయో ఈ చర్య స్పష్టంగా చూపిస్తోందని, ఇది ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతాభావానికి నిదర్శనమని వారు అభిప్రాయపడుతున్నారు. కాగా గ్రేటర్‌లో సర్కిళ్ల వారీగా లబ్దిదారులను పరిశీలిస్తే బంజారా హిల్స్-38,8372 హైదరాబాద్ సెంట్రల్-74,5513 సికింద్రాబాద్-77,2964, హైదరాబాద్ సౌత్-1,08,0785, రాజేంద్ర నగర్-1,43,2166,సంగారెడ్డి 2,23,2367,సైబర్ సిట్-77,1938,మేడ్చల్-1,24,0149 సరూర్‌నగర్-1,30, 16210,హబ్సీ గూడ-1,41,897మొత్తం పదిసర్కిళ్లలో కలిసి 11,38,480 మంది లబ్దిదారులు ఉన్నట్లు తెలిపారు.

పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరిస్తున్న డిప్యూటీసిఎం భట్టివిక్రమార్క, ప్రెసిడెంట్ రత్నాకర్‌రావు, సెక్రటరీ జనరల్ సదానందం, జనప్రియ, సురేష్ తదితరులు

హైదరాబాద్,జనవరి 13,ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ -2026ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈమేరకు మంగళవారం అసోసియేషన్ ప్రెసిడెంట్ రత్నాకర్‌రావు, జనరల్ సెక్రటరీ సదానందంలో ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం డిప్యూటీ సిఎంని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అనంతరం డైరీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ పవర్ సెక్టర్ లో పనిచేస్తున్న ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరం,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించగా సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ జనప్రియ, అడిషనల్ జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, రమేష్, వెంకటేశ్వర్, బ్రహ్మాజీ, సురేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, సామ్య నాయక్, కిరణ్ కుమార్, గోపాల్ రావు, విద్యాసాగర్, సత్యనారాయణ రాజు, కిషోర్ కుమార్, తిరుపతి, సురేష్ బాబు, పివిరావు, అశోక్ కుమార్, యుగంధర్, బ్రహ్మాజీ, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

అంజయ్యకు స్వామి వివేకానంద విశిష్ట పురస్కారం

అంజయ్యకు పురస్కారం అందజేస్తున్న వేణుగోపాలచారి, దైవజ్ఞశర్మ తదితరులు

హైదరాబాద్,జనవరి 13,ప్రభాతవార్త: విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాపకంటి అజయ్యకు స్వామి వివేకానంద పురస్కారం లభించింది. ఈమేరకు వివేకానంద 163 వ జయంతి పురస్కరించుకుని మెగాసిటీ నవకల వేదిక- మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్‌తో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద విశిష్ట పురస్కారం కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి గారి చేతుల మీదుగా అందుకున్నారు. ముఖ్యంగా ఒవైపు ఉద్యోగంలో రాణిస్తూనే పాపకంటిఅంజయ్య చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు అయిన అనాథ పిల్లల ఆశ్రయం కోసం, చదువుల కోసం సహాయం, విద్యుత్ ప్రమాదం వలన ఇల్లు కోల్పోయిన వారికి నూతన గృహ నిర్మాణం చేయించి ఇవ్వడం, అలాగే అనేక మంది వైద్య సదుపాయాల కోసం వారు చేయూత అందించడం వంటి కార్యక్రమాలు గుర్తించిన మెగాసిటీ నవకల వేదిక మరియు మదర్ ఫౌండేషన్ సభ్యులు వీరిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ, డాక్టర్ టీ. ఆనంద మూర్తి, మాజీ ప్రభుత్వ న్యాయవాది డి.ఎల్ పాండు, అడ్వకేట్ సీ హెచ్ రఘురామారావు, కంజర్ల ఈశ్వరా చారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేస్ ఎంపీ కాలనీలో సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేస్ ఎంపీ కాలనీ వాసులు.

జూబ్లీహిల్స్, జనవరి 13, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేస్ ఎంపీ కాలనీలో మంగళవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కాలనీలోని ఎంపీఎస్ ఎమ్మెల్యే కల్చరల్ సెంటర్‌లో ఈ వేడుకలను నిర్వహించారు. వేడుకలను కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు ఇనుగాల పెద్దిరెడ్డి, కార్యదర్శి రాగిడి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన మహిళలు, యువతులు ఇక్కడ నిర్వహించిన వేడుకలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా రంగవల్లుల పోటీలను నిర్వహించగా మహిళలు ఈ వేడుకలో పెద్దసంఖ్యలో పాల్గొని సంక్రాంతి రంగవల్లులను తీర్చిదిద్దారు. ముచ్చటైన ముగ్గులు వేసిన కాలనీ మహిళలకు నిర్వాహకులు బహుమతులను అందించారు. మరోవైపు కైట్ ఫెస్టివల్‌లో చిన్నారులు, పెద్దలు కలిసి పతంగులను ఎగురవేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, సంక్రాంతి పిండివంటల ఘుమఘుమలతో ఇక్కడంతా పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఎంటర్‌టైన్‌మెంట్ కన్వీనర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యవాదులు ట్రంప్‌ను పదవి నుంచి తొలగించాలి

సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు, చర్యలు ప్రపంచానికి, ప్రజల మనుగడకు తీవ్రమైన ప్రమాదకరంగా ఉన్నాయని, ఆయన అధ్యక్షుడిగా కొనసాగే అర్హత లేదని సిపిఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ హెచ్చరించారు. స్వతంత్ర దేశమైన వెనుజుల అధ్యక్షుడు మధరోని, అతని భార్యతో సహా కిడ్నాప్ చేయడాన్ని ప్రపంచంలో అతిపెద్ద నేరమైన చర్యగా భావిస్తూ ప్రపంచ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన తెలిపారు. ఇంత జరిగినా ప్రధాన నరేంద్రమోదీ తన తీరును, ప్రవర్తనను మార్చుకోకపోవడం అతి దారుణమైన సంఘటన అని ఆరోపించారు. ట్రంప్ వెనుజుల అధ్యక్షుడినని ప్రకటించుకోవడంతో ఆయనకు మతి స్థిమితంగా ఉందా?, లేదా? అన్న అనుమానం ప్రజల్లో కలుగుతున్నదని, వెనుజుల కోర్టు ఆదేశాల ప్రకారం ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగ్జ్ అధ్యక్షురాలిగా భాధ్యతలు స్వీకరించినప్పటికి ట్రంప్ నూతనంగా పదవి చేపట్టిన అధ్యక్షురాలిని కూడా బెదిరించడం అతని అహంభావానికి నిదర్శనమని విమర్శించారు. అమెరికాలో హంతకుడు, ప్రపంచ నియంత అయిన ట్రంప్‌ను పదవి నుంచి తొలగించాలని ఆ దేశంలోని ప్రజాస్వామ్యవాదులందరికి ఆయన విజ్ఞప్తి చేశారు.

బాలల సంగీత నృత్య సంరంభం

ప్రముఖ నటుడు జి సి రెడ్డిలను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి జనవరి 13 ,ప్రభాతవార్త : శివాని ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహణ లో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక స్వామి వివేకానంద జయంతి వేడుకలు జనగామ గౌతం మోడల్ స్కూల్ విద్యార్థుల సంగీత నృత్య సమరంభం గా జరిగాయి స్వామి వివేకానంద సందేశం సూక్తులు బాలల ప్రదర్శనలలో చోటు చేసుకున్నాయి ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ నటుడు జి సి రెడ్డి నీ నెల్లుట్ల ఫౌండేషన్ స్థాపక అధ్యక్షుడు నెల్లుట్ల రవీందర్ రావు గౌతం మోడల్ స్కూల్ కరస్పాండెంట్ మోతే సురేందర్ రెడ్డి శివాని సంస్థ స్థాపకుడు పరమేశ్వర్ కలసి సత్కారం చేసారు అతిథులు మాట్లాడుతూ స్వామి వివేకానంద అధ్యాత్మిక భావన లు సామాజిక దృక్కోణం కలిగి ఉంటాయి ఆయన సూక్తులు శక్తి వంటి సత్యాలు వాటిని ప్రతి భారతీయ పౌరుడు నిబద్ధత గా పాటించాలి అన్నారు వేదిక పై సంస్థ ప్రధాన కార్యదర్శి శివమన్నారాయణ,వనం కవిత బాబా అర్చన తదితరులు పాల్గొన్నారు

డ్రగ్స్ తరహాలో చైనా మాంజాపై ఉక్కుపాదం : ఇన్‌స్పెక్టర్ ముత్తుయాదవ్

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త

గంజాయి, డ్రగ్ తరహాలో చైనా మాంజా విక్రయించినా, వాడినా కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ ముత్తు యాదవ్ అన్నారు. మంగళవారం తెలంగాణ విద్యార్థి జెఎసి చైర్మన్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో గాలిపటాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్టు చప్పుడు కాకుండా పలుచోట్ల చైనా మాంజా విక్రయిస్తున్నారని, దీనివల్ల మనుషులకు జీవరాసులకు ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు.చైనా మాంజా ఒక మారుణ ఆయుధం ద్విచక్ర వాహనదారులకు గొంతులు తెగుతున్నాయి, పాదాచారులు నడుచుకుంటూ వెళుతున్న సమయంలో కాళ్లకు చిక్కుకొని కింద పడుతున్నారు గాయాల పాలవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకోవాలన్నారు. సంక్రాంతి సందర్భంగా గాలిపటాలు ఎగరేసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైనా మాంజాను ఎవరు కొనవద్దని, చైనా మాంజా వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని

గాలిపటాలను పంపిణి చేస్తున్న రాజేంద్రనగర్ సిఐ ముత్తుయాదవ్, తెలంగాణ విద్యార్థి జెఎసి చైర్మన్ వేముల రామకృష్ణ తదితరులు

అన్నారు. మరి ముఖ్యంగా తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో చైనా మాంజాను వాడరాదని కోరారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎస్సై ప్రశాంత్‌రెడ్డి, స్థానిక నాయకులు యాదయ్య, మంగళవారం శ్రీనివాస్, వేముల రమేష్, రఘు ముదిరాజ్, పంబాల రాజు, నరేష్, నరసింహా రాజు ,శ్రీనివాస్ దయాకర్, మోహన్, చింటూ, వేణు, లల్లు, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి : ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు

చిక్కడపల్లి జనవరి 13 ప్రభాతవార్త : రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు సూచించారు. మంగళవారం నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక జవహర్ నగర్ క మ్యూనిటీ హాల్‌లో యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ రాజు నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ మోనిక, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి, శ్రీకర హాస్పిటల్స్ ప్రతినిధి డాక్టర్ రాకేష్, స్థానిక యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, అతి వేగాన్ని నియంత్రించడం, డ్రంకెన్ డ్రైవింగ్ మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే

ప్రసంగిస్తున్న చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు

వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, అతివేగం, సిగ్నల్ జంపింగ్ మరియు మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారిపై జరిమానాలు విధించడం, జీబ్రా క్రాసింగ్‌ల వద్ద వాహనాలు ఆపడం మరియు పాదచారులకు మార్గం సుగమం చేయడంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి, సురక్షితమైన ప్రయాణానికి సహకరించాలని కోరారు.

సామాజిక ప్రయోజనం కోసం సినిమాలు తీసిన తిలక్ : పాలకుర్తి మధుసూధన రావు

చిక్కడపల్లి జనవరి 13 (ప్రభాతవార్త) : సమాజిక ప్రయోజనం కోసం సినిమాలు తీసిన వ్యక్తి కెబి తిలక్ అని దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తి మధుసూధన రావు అన్నారు. మంగళవారం రాత్రి కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకులు, నిర్మాత కె.బి.తిలక్ శతజయంతి మహోత్సవం సభ మంగళవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయగానసభ లోని కళా సుబ్బారావు కళావేదిక లో జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ పాలకుర్తి మధుసూదన రావు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో సామాజిక స్పృహ ఉన్న దర్శకుడిగా, నిర్మాతగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. కేవలం వినోదం కోసం కాకుండా, సమాజంలోని రుగ్మతలను ఎత్తిచూపుతూ ఆయన సినిమాలు తీశారని అన్నారు. కార్యక్రమంలో మహేంద్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ త్రిపురనేని రాజారావు, సినీ

కార్యక్రమంలో పాల్గొన్న దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తి మధుసూధన రావు, ప్రొఫెసర్ డాక్టర్ త్రిపురనేని రాజారావు,

విజ్ఞాన విశారద యస్.వి.రామారావు, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురాం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకులు వై.ఎస్.రామకృష్ణ బృందంచే కె.బి.తిలక్ సినిమాలలోని పాటల సంగీత విభావరి నిర్వహించారు.

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి : ఎంపి ఈటల రాజేందర్

నాచారం, జనవరి 13 ప్రభాతవార్త : గత మూడు రోజులుగా నాచారం డిపీఎస్‌లో నిర్వహిస్తున్న అస్మిత యోగాసన జోనల్ లీగ్ ముగింపు ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ, డీపీఎస్ ప్రో చైర్మన్ మల్క కొమరయ్య, పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్, తెలంగాణ యోగాసన భారత్ అధ్యక్షులు శ్రీధర్ రావు, తెలంగాణ యోగాసన జనరల్ సెక్రటరీ నందనం కృపాకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ యోగాసన పోటీల్లో విజేతలుగా నిలిచిన బృందాలకు ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించి, వారి ప్రతిభను కొనియాడారు.అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, నేటి ఆధునిక బిజీ జీవనశైలిలో యోగా ఎంతో కీలకమని అన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో యోగాకు విశేష ప్రోత్సా

ఎంపి ఈటలను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

హం లభించిందని, అంతర్జాతీయ స్థాయిలో యోగాకు గుర్తింపు తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది యోగా క్రీడాకారులు, కోచ్‌లు, న్యాయమూర్తులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. యోగాసనాల ద్వారా యువత ఆరోగ్యవంతంగా ఎదగాలని, భవిష్యత్తులో ఇలాంటి పోటీలు మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు.

సిఎం రేవంత్‌రెడ్డికి తలసాని క్షమాపణలు చెప్పాలంటూ కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

బేగంపేట జనవరి 13,ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంటనే ముఖ్యమంత్రి కి క్షమాపణలు చెప్పాలని,కోరుతూ రాంగోపాల్‌పేట డివిజన్ కాంగ్రెస్ నాయకుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మహంకాళీ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేసారు.తలసాని ఎమ్మెల్యే అని మరచి పోయి సీఎం పై ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని,ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలంటూ వారు ఇన్స్పెక్టర్ రమేష్ గౌడ్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసారు.సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ ఆదేశాల మేరకు మహంకాళీ పోలీసుస్టేషన్ లో ఎమ్మెల్యే తలసానిపై ఫిర్యాదు చేసిన

మహంకాళీ పోలీసుస్టేషన్‌లో తలసాని పై ఫిర్యాదు చేస్తున్న త్రికాల.తదితరులు.

ట్లు కాంగ్రెస్ నేత త్రికాల మనోజ్ కుమార్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాణిక్యం ప్రభు,రాజ్‌కుమార్,శీలం జయ,ఎల్లేష్, జయకృష్ణ, రఘు యాదవ్,సాధిక్,హేమంత్,ఎస్.ఆర్.శివకుమార్, వెంకటేష్,పండుగౌడ్,సునీల్,శ్రీనివాస్,నారాయణ,జగదీష్ తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

గాంధీనగర్ డివిజన్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

చిక్కడపల్లి జనవరి 13 ప్రభాతవార్త :

గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణం లో మంగళవారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ఆధ్వర్యం లో సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. డివిజన్ లోని మహిళలు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసి పోటీ పడ్డారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భారత్ గౌడ్, రాష్ట్ర బిజెపి కార్యదర్శి బండారు విజయ లక్ష్మి, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రామ్,ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి,ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎ.వినయ్ కుమార్ మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి,సాంప్రదాయాలు,సంక్రాంతి పండుగ ప్రత్యేకతలు ఉట్టి పడేలా మహిళలు ముగ్గులను వేశారన్నారు. పోటీలలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన రూ: 3000/ నగదును సబర్మతి నగర్ బస్తీ నివాసి లోకేశ్వరి, 2వ బహుమతి రూ: 2000/ నగదును చిక్కడపల్లి నుండి అనుషా, 3వ బహుమతి రూ:1000/ నగదును అశోక్ నగర్ వాసి దుర్గా చేజిక్కించుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా మోర్చ నాయకులు లక్ష్మి, మంగమ్మ,సంయుక్త రాణి,పూర్ణ,అనుష,బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్,రఘు,మద్దూరి శివాజీ, మహేష్,కిరణ్, శ్రీకాంత్, సత్తి రెడ్డి, ఆనంద్ రావు,సాయి కుమార్,జ్ఞానేశ్వర్,రఘు యాదవ్,శేషి పాల్గొన్నారు.

స్వామి వివేకానంద సందేశం అనుసరణీయం : ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి జనవరి 13 ప్రభాతవార్త : దేశంలో ఆకలితో అలమటించే దరిద్ర నారాయణుడు వున్నంత వరకూ ప్రజల ఆత్మ పవిత్రం కాలేదు అని స్వామి వివేకానంద సందేశం అనుసరణీయం అని పేదరిక విముక్తి కి ప్రతి వారూ సంకల్పించల్సిన అవసరం ఉందని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్తుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ చెప్పారు. మంగళవారం త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో గానసభ అధ్యక్షుడు కళా వి. ఎస్. జనార్దన మూర్తి అధ్యక్షతన స్వామి వివేకానంద జయంతి జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొని మాట్లాడుతూ.ముక్కోటి దేవతలు ల పై విశ్వాసం ఉన్నా మీకు ఆత్మ విశ్వాసం లేకుంటే విజయం సాధించలేరు అని యువతకి హితవు చెప్పిన మహనీయుడు అని తెలిపారు

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు రద్దు చేయాలి.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి

న్యాయ, ప్రజా పోరాటాలను నిర్వహిస్తాం: బిసి నేతలు హెచ్చరిక

సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: అగ్రవర్ణ పేదలకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు రాజ్యాంగ విరుద్ధమని, దీనిపైన న్యాయ పోరాటం, ప్రజా ఉద్యమం చేపడతామని పలువురు బిసి నాయకులు హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు 86 శాతం ఉన్నారని, అగ్రవర్ణాలు కేవలం 4, 5 శాతం మాత్రమే ఉన్నారని, తామంతా ఐక్యంగా రిజర్వేషన్‌లను రద్దు కోసం ఉద్యమిస్తామని వారు తెలిపారు. బిసి మేధావుల ఫోరం, బిసి పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'సమర్థ గ్రామ పాలనకు- సర్పంచుల హ్యాండ్ బుక్‌ను ఫోరం కన్వీనర్ చిరంజీవులు, ఫ్రంట్ కన్వీనర్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, ఎస్సీ, ఎస్టీ, బిసి జెఎసి కన్వీనర్ విశారధన్ మహారాజ్ తదితరులు ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 18వ తేదీన హైదరాబాద్ నగరంలో ఒక సమావేశాన్ని నిర్వహిస్తామని, అగ్రవర్ణాలు ఒక లక్ష మంది జనాభాతో సభను ఏర్పాటు చేస్తే, తాము కోట్లాది మందితో పెరెడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కేటాయించాలని పార్లమెంట్ సభ్యులందరికి వినతి పత్రాలను అందిస్తామని, జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తామని, పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్డ్‌లో పెట్టెంతవరకు ఉద్యమిస్తామని, 2028 లో రాజ్యాధికారాన్ని సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

హ్యాండ్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న చిరంజీవులు, బాల్‌రాజ్‌గౌడ్, విశారధన్, విజయ్‌కుమార్‌గౌడ్, వెంకన్నగౌడ్, నారాయణగౌడ్ తదితరులు

అగ్రకులాల దుశ్చర్యలను, కుట్రలను ఎదుర్కొంటామని, పది రోజుల్లో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని ప్రకటించిన ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని, తాము ఏలాంటి హామీ ఇవ్వలేదని బిజెపి చేతులు దులుపుకుంటున్నదని, బిఆర్ఎస్ నేతలు కెసిఆర్, కెటిఆర్ నిద్రపోతున్నారని వారు ధ్వజమెత్తారు. బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉందని వారు స్పష్టం చేశారు. ఈ హ్యాండ్ బుక్ ప్రతి ఒక్కరూ చదవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా సర్పంచ్‌లు చదవాలని వారు సూచించారు. ఈ సమావేశంలో బిసి నేతలు అయిలి వెంకన్న గౌడ్, ఎస్.దుర్గయ్యగౌడ్, యెలికట్టి విజయ్‌కుమార్‌గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ : కార్తీక్ రెడ్డి

అత్తాపూర్ జనవరి13,ప్రభాతవార్త : సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులను బిఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికి కార్తీక్ రెడ్డి బహుమతులు అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గం ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజల జీవితంలో నిత్యం వెలుగు వెరిజిల్లాలని ఆ దేవుని కటాక్షం ప్రజలపై ఉండాలని,ఆనందంగా పండగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధముగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం ప

ట్ల వెంకటేష్ నుఅభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి. రమేష్ ముదిరాజ్ నోముల రాము యాదవ్ అక్కేమ్ రఘు యాదవ్ బండ రాజేష్ యాదవ్ ఉప్పల్ శ్రీను ప్రవీణ్ సన్నీ సునీల్ పోతరాజు రమేష్ , కే. లక్ష్మీ , సరిత , భూదేవి రెడ్డి , సుగుణమ్మ, లక్ష్మి ప్రసన్న, పుష్ప, లలిత, శిరీష, సారిక, కృష్ణవేణి , మైసిరెడ్డి గంజి రాజు సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఎర్లపల్లి ప్రవీణ్ మహేందర్

ధర్నాచౌక్ పరిసర ప్రాంతాలను పర్యవేక్షించిన సికింద్రాబాద్ డిసిపి రక్షితమూర్తి

ఎన్టీఆర్ స్టేడియంను పర్యవేక్షిస్తున్న డీసీపీ రక్షితమూర్తి

ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: గాంధీనగర్ పోలీస్ సబ్‌డివిజన్, దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ధర్నాచౌక్, ఎన్టీఆర్ స్టేడియంలను సికింద్రాబాద్ డీసీపీ రక్షితమూర్తి పర్యవేక్షించారు. మంగళవారం మధ్యాహ్నం ఈ ప్రాంతాలలో పర్యటించిన డీసీపీ అక్కడ శాంతి భద్రతలు, సీసీ కెమేరాలు, ట్రాఫిక్, బారికేట్ల ఏర్పాట్లు తదితర అంశాలపై ఆరా తీసి, కొన్ని సూచనలు చేశారు. శాంతి భద్రతలకు ఎక్కడా ఎటువంటి విఘాతం కలుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆమె పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ ఏసీపీ యాదగిరి, దోమలగూడ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అంజద్‌అలీ, డీఐ సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను పాటిస్తూ ముగ్గులు వేయటం అభినందనీయం

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: మన తెలుగు సంప్రదాయాలను పాటిస్తూ ముగ్గులు వేయటం అభినందనీయమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. మంగళవారం కవాడిగూడలోని మర్రి చెన్నారెడ్డి రాక్ గార్డెన్‌లో మర్రి కృష్ణారెడ్డి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అప్ప స్వచ్ఛంధ సంస్థ ఆధ్వరనయంలో కవాడిగూడలోని వివిధ బస్తీలలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై బండారు దత్తాత్రేయ, మర్రి శశిధర్‌రెడ్డిలు ముగ్గులను పరిశీలించి, నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సంధ్యారాణి అనే మహిళ వేసిన ముగ్గును వారు అభినందించారు. అనంతరం మర్రి కృష్ణారెడ్డితో మహిళలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వసుధ, సుదర్శన్‌రెడ్డి, హేమమాలిని, జ్యోతి, అప్ప కోఆర్డినేటర్ బొట్టు రమేష్, రాజేశ్వరి, శోభారాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

కార్మాన్‌లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, తదితరులు

కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డు కార్మాన మహంకాలి అమ్మవారి దేవాలయంలో కాంగ్రెస్ నాయకుడు వివేక్,చింటుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ క్యాక్రమంలో పాల్గొన్న విజేతలకు కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేశారు.

చైనా మంజాను ఉపయోగించకూడదు : జంపన

3వ వార్డు అంబేద్కర్ నగర్‌లో పతంగులను పంపిణీ చేస్తున్నన జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త: పతంగులను ఎగరవేసేందుకు చైనా మంజాను ఉపయోగించకూడదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం 3వ వార్డు కార్మాన,అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో జంపన ప్రతాప్ చేతుల మీదుగా చిన్నారులకు పతంగులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శంకర్, సన్నీ, చంటీ, చిన్న రాజు, జమీల్, వివేక్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి బుద్ధిచెప్పాలి : ఎమ్మెల్యే తలసాని

కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త: ప్రజలను మోసం చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. మంగళవారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్, సికింద్రాబాద్,కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సికింద్రాబాద్ జిహెచ్ఎంసిలోనే ఉందని, మల్కాజిగిరిలో కలపలేదని పచ్చి అబద్ధాలు చెప్పడం సరైంది కాదన్నారు. నూతనంగా ఏర్పడ్డా ప్రకాశ్ నగర్,మోండా డివిజన్లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని ఓల్డ్ బోయిన్‌పల్లి సర్కిల్‌లో కలిపిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అదే విధంగా సికింద్రాబాద్ నార్త్ జోన్ ప్రాంతాల్లోని బేగంపేట,గోపాలపురం, బోయిన్‌పల్లి, కార్మాన, తుకారాంగేట్,మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్లను మల్కాజిగిరి పోలీస్ కమీషనరేట్ పరిధిలోకి కలపాలన్నారు. ఇది సికింద్రాబాద్‌ను మల్కాజిగిరిలో కలిపినట్లు కాదా అని ప్రశ్నించారు. ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి నిర్వహించనున్న శాంతి ర్యాలీ అనుమతి కోసం లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు దరఖాస్తు చేసుకోగా అక్కడి నుంచి అనుమతులు రాకా,పోలీస్ అధికారుల పరిధి ఏమిటో తెలియకా అయోమయానికి గురౌతున్నారన్నారు. 220 సంవత్సరాల

మారేడ్‌పల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరు లేకుండా కుట్రపన్నుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ఈ నెల 17వ తేదీన చేపట్టనున్న ర్యాలీకి పార్టీలకు అతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, కార్పోరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న శ్రీనివాస్, శైలజా, సునీత, బేవరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాథం, నళిని కిరణ్,అనితా ప్రభాకర్, మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సుఖసంతోషాలు ఇవ్వాలి

గాలి పటాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 13, ప్రభాతవార్త : ఈ సంక్రాంతి భోగభాగ్యాలతో పాటు ప్రజలందరికీ సుఖ సంతోషాలు ఇవ్వాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఎం రవి కుమార్ యాదవ్ లు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎం రవి కుమార్ యాదవ్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి వారి స్వగృహంలో శేరిలింగంపల్లి బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాల్ రావు ఆధ్వర్యంలో బిజెపి గాలిపటాన్ని వారి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ ప్రజలకు భోగభాగ్యాలతో పాటు సుఖసంతోషాలిచ్చి అందరూ ఆరోగ్యంగా నూ రైతులకు పంటలు భోగభాగ్యాలు కలగాలని ఎం రవి కుమార్ యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డి నర్సింగ్ రావు, వివేకానంద నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శి కే వేణు, కార్యదర్శి జై శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు మున్సిపల్ సిబ్బందికి అందజేత

ఎలక్ట్రానిక్ వస్తువులు అందజేసిన దృశ్యం

కూకట్‌పల్లి, జనవరి 13, ప్రభాతవార్త

కూకట్‌పల్లి మున్సిపల్ డిసి కమిషనర్ చాముండేశ్వరి ఆదేశం ప్రకారం రామకృష్ణ వీధిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ వస్తువులు ఫ్రీగా తీసుకెళ్లడానికి డీసీఎం వ్యాను అధికారులు పంపించారు. ఈ కార్యక్రమాన్ని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో ఇంటిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కుమార్ రమేష్ రవీందర్ నాయక్ స్వాతి వెంకటమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాలనీవాసులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సునీత, సునీల్ పటేల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ డీసీ ఎంకు పాత వస్తువులు అందజేశారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీలో ఎవరి ఇంటిలోనైనా పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఉంటే మున్సిపల్ సిబ్బందికి అందజేయవలసిందిగా అధ్యక్ష కార్యదర్శి కోరారు. అధ్యక్షులు కార్యదర్శి ముఖ్యంగా కాలనీలో ఏదైనా సమస్య ఉన్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించి సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ఎల్లవేళలా ప్రజలకు కాలనీవాసులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

శివగంగానగర్‌లో పర్యటించిన జలమండలి అధికారులు

శివగంగానగర్‌లో పర్యటిస్తున్న బాలాపూర్ డీజీఎం సురేష్ కుమార్, కాంగ్రెస్ నేత నాగేష్ తదితరులు

చాంద్రాయణగుట్ట, జనవరి 13, ప్రభాతవార్త : జలమండలి జంగమ్మెట్ సెక్షన్, శివగంగానగర్‌లోని కలుషిత మంచినీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని జలమండలి బాలాపూర్ డీజీఎం సురేష్ కుమార్ తెలిపారు. జంగమ్మెట్ సెక్షన్ మేనేజర్ చంద్రు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, మహ్మద్ అన్వర్, చాంద్రాయణగుట్ట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయ నాగేష్ తదితరులతో కలిసి శివగంగానగర్‌లో పర్యటించారు. స్థానికులను కలుషిత మంచినీటి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. బస్తీలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను సైతం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా బోయ నాగేష్ అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. శివగంగానగర్‌లోని కొన్ని ప్రాంతాలకు మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థ లేదని, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైనేజీ నిర్మాణంలో తగు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అందుకు డీజీఎం సురేష్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

సంక్రాంతికి పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

చాంద్రాయణగుట్ట, జనవరి 13, ప్రభాతవార్త : అన్నార్థులను ఆదుకోవటానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సీనియర్ కాంగ్రెస్ నేత కె. వెంకటేష్ కోరారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని లాల్‌దర్వా జామథర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు ని త్యవసర సరుకులను పంపిణీ చేశారు. మానవ సేవే మాధవ సేవా అన్న సత్యాన్ని విశ్వసించి ప్రతియేడు ఫౌండేషన్ ద్వారా పేదలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పండుగకు పేదలకు ఆసరగా నిలుస్తున్నట్లు వివరించారు. సుమారు 50 మం దికి ఆరు రకాల వస్తువులతో కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు ఎ.మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి ఎ.రాఘవ, నిర్వాహకులు అరుణ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచితంగా నిత్యవసర సరుకులు అందిస్తున్న కాంగ్రెస్ నేత వెంకటేష్

జూబ్లీహిల్స్‌లో రౌనక్ యార్ ఖాన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సద్భావన సంబరాలు

భారతీయతను సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద : సముద్రాల వేణుగోపాలాచారి

రవీంద్రభారతి, జనవరి 13 ప్రభాతవార్త : భారతీయతను, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నతుడు స్వామి వివేకానంద అని కేంద్ర మాజీమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. వివేకానంద జీవిత చరిత్ర ముందుతరాలకు అందించాల్సిన అవసరముందని తెలిపారు. మెగాసిటీ నవకళావేదిక, మథర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన స్వామి వివేకానంద విశిష్ట పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేణుగోపాలాచారి గౌరవ అతిథులు డి.ఎల్. పాండు, సిహెచ్.రఘురామారావు, డా. టి.ఆనందమూర్తి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు, కార్యనిర్వాహక కార్యదర్శి రాఘవ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. వివేకానంద భారతదేశ

పురస్కార గ్రహీతలతో వేణుగోపాలాచారి, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు, రాఘవ తదితర అతిథులు

యువతకు దిక్సూచి అని, ఆయన ఆశయాలు, విధానాలు, సమయపాలన, సంపూర్ణసాధన, సమయస్ఫూర్తి, సమాలోచనను మానవజీవితాన్ని సజీవంగా తీర్చిదిద్దే శోభితాలని నొక్కివక్కాణించారని గుర్తుచేశారు. అనంతరం ఇతర అతిథులతో కలిసి వివిధరంగాల్లో విశేష సేవలందించిన సుమారు 30మంది ప్రముఖులను ఘనంగా సత్కరించి స్వామి వివేకానంద విశిష్ట పురస్కారాలు ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు.

కూకట్‌పల్లిలో ఘనంగా ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 13, ప్రభాతవార్త సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని డివిజన్లో పార్టీ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కూకట్‌పల్లిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను రమేష్ చేతు ల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రమేష్ ముదిరాజ్, కే అశోక్ ముదిరాజ్, హమీద్ భాయ్, కసాయి రాజు, కుమార్, మధు, జ్యోతి, రజని, శాంతి తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో పతంగుల పంపిణీ

చిన్నారులకు గాలిపటాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం కంటోన్మెంట్ బోయిన్‌పల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు టింకూ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పతంగుల పంపిణీ కార్యక్రమంలో మేడ్చెల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ఉచితంగా పతంగులను పంపిణీ చేశారు.

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

దుండిగల్, జనవరి 13 ప్రభాతవార్త: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని విద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అధికారులతో కాసేపు చర్చించి విద్యుత్ సరఫరా, లోపాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ కరుణాకర్‌బాబు, డిఈ శ్రీనివాసులు, ఏడిఈ ప్రేమ్‌కుమార్, ఏఈ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్ అధికారులు

సంక్రాంతి ఆనందం నింపాలి...విషాదం కారాదు

చాంద్రాయణగుట్ట, జనవరి 13, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయ బద్ధంగా ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలని ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య కోరారు. సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతా లలో చిన్నారులకు ఉచితంగా గాలిపటాలను, సాధారణ మాంజాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సీతయ్య మాట్లాడుతూ పండుగలో ఆనందం నిండాలే తప్పా విషాదానాకి దారి తీయరాదన్నారు. ప్రధానంగా ప్రాణాంతకమైన చైనా మాంజాను ఎట్టిపరిస్థితుల్లోను వాడరాదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు పెడచెవిన పెట్టి అందుకు భిన్నంగా వ్యవహరిస్తే పోలీసు కేసుల్లో ఇరుక్కొవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నెం: 33/EE-II/CIRCLE-35/KZ/GHMC/2025-26, తేదీ: 13.01.2026.
పని యొక్క పేరు : సివిల్ పనులు (02నం.లు). అంచనా మొత్తం/ECV : రూ.13.45 లక్షలు. ప్రారంభ తేదీ /బిడ్‌లోడ్ ముగింపు తేది, సమయం : క్ర.సం. 01 నుండి 02 వర్క్ పనులకు : 16.01.2026, మ.12.00గం. నుండి 19.01.2026 మ.12.00గం.వరకు మాత్రమే. అధికారి పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-35, GHMC. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఇ-మెయిల్ చిరునామా : eec17.ghmc@gmail.com మొబైల్ నెం. 7337557246.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, ఖైరతాబాద్ సర్కిల్, ఖైరతాబాద్ జోన్, GHMC.
DIPR.NO.13669-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 13.01.2026

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE-CUM- II ADDL. FAMILY COURT, MEDCHAL MALKAZGIRI DISTRICT, AT: MEDCHAL
E.A.No. 49 OF 2025
IN
E.P. No. 163 OF 2022
Between :
Pulumati Sadabnandam
... Petitioner / Decree-Holder/ Plaintiff
And
V. Srivatsan
... Respondents/ Judgment-Debtor/defendant
To,
V. Srivatsan, S/o late M. Sundareshwaran, Aged 45 Years, Occ: Business, R/o. H.No. 4-4-150, Garden Colony, Qutubullapur, Hyderabad-55.
NOTICE
Please take notice that the above named petitioner /DH.R filed the above Petition for Condonation of Delay in respect of the Suit claim vide E.A.No. 49 of 2025 In E.P. No. 163 of 2022 on the file of Hon'ble II Addl District Judge-cum-II ADDL. Family Court, Medchal Malkazgiri District, at Medchal. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 13.02.2026 at 10.30 A.M. for your appearance and for your counter, in default of your appearance the matter will be heard and dicided in your absence.
(By Order of the Court)
VENKATRAM N. VALPADASU
J.A. CHANDRA SEKHAR
V. SRIDHAR BABU,
K. GOAKARAPPA,
T. SUREKHA LAKSHMI,
D. KAMALA AMMA, B. SRILATHA
ADVOCATES.
NO. 2-1-71, Fisrt Floor, Road No. 5, Laxmareddy Colony, UPPAL, HYDERABAD-500039
Mobile No. 7396446699

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
G.W.O.P.No. 02 of 2026
BETWEEN:
Smt. Rani Bhati.
.... Petitioner.
AND
...Respondent
All concerned.
To
All Concerned
Take notice that the above said Petitioner has filed the above **G.W.O.P.No. 02 of 2026** on the file of HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD to declare petitioner as the guardian of the minors i.e. Ram Bhati and Varsha Bhati, who were born on 04.11.2008 and 12.02.2011 respectively and to permit to sell 1/4th share each of minors i.e. Ram Bhati and Varsha Bhati in petition schedule property i.e. all that portion of house bearing Municipal No.15-7-340 (old portion of House No.15-7-340 & 15-7-341) admeasuring 94.00 Square Yards equivalent to 78.59 Square meters out of 224.00 Square yards situated at Begum Bazar, Hyderabad, T.S. (PTIN No.1051502767). The above matter is posted on **11.02.2026** for objections. If anyone has any objection whatsoever nature may inform their objection if any on **11.02.2026** at 10:30 am before the said court. If no objection received the matter will be heard in accordance with law
(BY ORDER OF THE COURT)
M/s. VINOD SINGH, Advocates.
#Flat No. 001, 3-4-841, Castle Homes, Barkarpura, Hyderabad-T.S - 500027.
Ph: 9291300606

PUBLIC NOTICE
The Public in general are here by informed that My client Returi Urmila Rao S/o. Late Returi Rama Rao, R/o. H No. 3-1-187, Plot No.23, Goutham nagar, Saroornagar, Ranga reddy District. On 22-12-2025 at approximately 11:25 A.M while traveling to a Photocopy shop near Dena bank(Old sarrornagar Post Office, saroornagar Crossroads) my client misplaced a folder containg the fallowing original documents i.e 1) sale deed bearing document no.1156 of 2004 registered in the office of the SRO Ibrahimpatnam and 2) sale deed bearing document no.4035 of 2012 registered in the office of the SRO Ibrahimpatnam 3) Rectification deed bearing document no.10513 of 2013 registered in the office of the SRO Ibrahimpatnam 4) sale deed bearing document no.13267 of 2016 registered in the office of the SRO Ibrahimpatnam. Regarding the same, my client has lodged a complaint before the concerned authority.
It is further informed that, any person who has found or who finds the above mentioned original title deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone. In spite of this notice if anybody has misused the above documents will be prosecuted under law.
P.BALA KISHORE
Advocate
Flat No. 504, Sai Sadan Apartments, St. No. 11, Himayathnagar,Hyderabad. Pin-500029, +919848026945

మూసాపేటలో ఘనంగా పతంగుల పండుగ

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 13, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు భూమండల జీవన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మూసాపేట్ చిత్తరమ్మ ఆలయం వద్ద పతంగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవన్ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని పిల్లలకు పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. పతంగుల పండుగ ద్వారా పిల్లల్లో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందనీ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావం, ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా పెరిగి దేశానికి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మాధవరం కాంతారావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బాలాజీ నగర్ మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్పొరేటర్ మహేందర్...

అడ్డగుట్టలో పతంగులు పంపిణీ

అడ్డగుట్ట,జనవరి 13 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తుకారాంగేట్ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ నేత నక్క మధు ఆధ్వర్యంలో మంగళవారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్,అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నల చేతుల మీదుగా ఉచితంగా పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, కైరంకొండ యాదగిరి, పొన్నాల రాజు, శంకర్, ఎండి ఇస్మయిల్, సునీల్ ముదిరాజ్,రవి, రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పతంగులను పంపిణీ చేస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, కార్పొరేటర్ లింగాని తదితరులు

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
AT: TGHB COMPLEX, M J MARKET, HYDERABAD-50001
A.B.R.C.F No: HD 276 OF 2025
BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited.,Himayathnagar Branch, Rep by its: Senior Manager cum GPA Holder
.....DISPUTANT
1. Mr.C.Krishna,S/o.late C.Mogulaiah, Aged about 47

క్రిస్టల్ విల్లాస్‌లో అలరించిన ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు.

వనస్థలిపురం. జనవరి.13.ప్రభాతవార్త

సాహెబ్ నగర్ డివిజన్ పరిధిలోని ఏ.పి.ఆర్.క్రిస్టల్ విల్లాస్ లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకుని మహిళ కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉల్లాసంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు .ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి వి.నిర్మల,రెండవ బహుమతికి ఎన్. స్వప్న,మూడవ బహుమతి ని మహాలక్ష్మి, సౌజన్యలు దక్కించుకున్నట్లు న్యాయనిర్ణేతలు ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం నాడు విజేతలకు బహుమతులు అందజేస్తామని విల్లాస్ అధ్యక్షుడు పి.వి.వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎన్. అశోక్ లు తెలిపారు.

లోక కళ్యాణం కోసం మహారుద్ర సహిత సహస్ర చండీ యాగం

ఈటెల రాజేందర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న లచ్చిరెడ్డి.

వనస్థలిపురం జనవరి.13.ప్రభాతవార్త

లోక కల్యాణం కోసమై , దేశ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో జగన్మాత సేవలో శ్రీ మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్నగూడ మెయిన్ రోడ్ సాగర్ హైవే నందు దాదాపుగా 8 ఎకరాల స్థలంలో నిర్వహించబడుతున్న " మహారుద్ర సహిత సహస్రచండీ" మహాయాగానికి విచ్చేయాలని మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్,మేడ్చల్ జిల్లా ఇంచార్జి సామ రంగారెడ్డి ,బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలకి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి , శర్మ,పార్టీ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అఖిల్ ఉన్నారు.

చైనా మాంజలకు దూరంగా ఉండండి : ఎమ్మెల్యే

మల్కాజిగిరి జనవరి.13.ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదిన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. పతంగులు ఎగురవేసేటప్పుడు చైనా మాంజలకు దూరంగా ఉండాలని తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ సూచనల మేరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసంలో కలిసి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

వెంకటేశ్వర దేవాలయంలో తిరుప్పావై ప్రవచనములు

ప్రవచనాలు చెబుతున్న శ్రీమాన్ ఎస్‌సివి నరసింహాచార్యులు

హుడా కాంప్లెక్స్, జనవరి 13, ప్రభాతవార్త:

ధనుర్మాస ఉత్సవములలో భాగంగా సరూర్నగర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డిసెంబర్ 17వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం శ్రీమాన్ ఎస్ సి వి నరసింహాచార్యులు గారిచే తిరుమల తిరుపతి దేవస్థానములు,అల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో తిరుప్పా వై ప్రవచనములు నిర్వహిస్తున్నారు. ఈ ప్రవచన కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.

పండుగలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

ప్రగతి డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్ కళాశాలలో విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ నన్నూరు మంజు రెడ్డి తదితరులు

మలక్ పేట, జనవరి 13, ప్రభాతవార్త :

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ప్రగతి డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్ ప్రిన్సిపాల్ నన్నూరు మంజు రెడ్డి పేర్కొన్నారు.దిల్ షుక్ నగర్ లోని ప్రగతి డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు సాంప్రదాయక దుస్తులను దరించి అందమైన రంగవల్లులను సుందరంగా తీర్చిదిద్దారు. గోరింటాకు, భోగిపళ్లు, భోగి మంటలు మొదలగు వేడుకలను ఆనందోత్సాహాల నడుమ సంతోషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నన్నూరు మంజు రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు మన వారసత్వ సంపద అని, కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు మన పండుగలు వాటి విశిష్టత, ప్రాధాన్యత గురించి అవగాహన కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

అరోరా యూనివర్సిటీలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

మలక్ పేట, జనవరి 13, ప్రభాతవార్త:

అరోరా యూనివర్సిటీ క్యాంపస్‌లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ కోర్సులకు చెందిన విద్యార్థులు సాంప్రదాయక దుస్తులను దరించి పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనీ తమ సృజనాత్మకతను, సంస్కృతిని చాటారు.ఈ సందర్భంగా నిర్వహించిన పొంగల్ మరియు గాలిపటాల పోటీల్లో ఎల్.ఎల్.బి మొదటి సంవత్సరం విద్యార్థులు విష్ణుదేవ్, అజయ్, నిహారికలు తదితరులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విష్ణు దేవ్ మాట్లాడుతూ అందరి సామూహిక కృషి , మద్దతుతో నే విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత : ఎసిపి కృష్ణయ్య

హుడా కాంప్లెక్స్, జనవరి 13, ప్రభాతవార్త:

రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత దినోత్సవాల్లో భాగంగా మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అ రైవ్ అలైవ్ పేరుతో సరూర్నగర్ డివిజన్లోని శ్రీ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ మూడులో గల కమ్యూనిటీ హాల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా మనల్ని మన కుటుంబాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. మనిషి ప్రాణం చాలా విలువైందని అన్నారు. బైక్ నడిపే అప్పుడు హెల్మెట్, కారు నడిపే అప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని తద్వారా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఎవరైనా ప్రమాదానికి గురైనప్పుడు ఆ ఇన్సిడెంట్ ని వీడియోలు ఫోటోలు తీస్తూ కూర్చోకుండా క్షతగాత్రుని దగ్గరలోని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయాలని కృష్ణయ్య సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, ఆర్థోపెడిక్ వైద్యులు

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, చిత్రంలో ఆకుల శ్రీవాణి తదితరులు

ప్రజలకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. అనంతరం సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి అందరితో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సైలు మహేందర్, లక్ష్మణ్, నారయ్య, శిరీష, కాలనీ అధ్యక్షుడు గండు ధనం రెడ్డి, సెక్రటరీ కనకారావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్కేటింగ్‌కు ఎంపికైన బాల స్కేటర్లకు ఆర్థిక సహాయం

బోడుప్పల్ జనవరి13 ప్రభాతవార్త ;

నేపాల్‌లో ఈ నెల 18 నుంచి 24 వరకు జరగనున్న అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన చెంగిచెర్ల క్రాంతి కాలనీకి చెందిన బాల స్కేటర్లు ఇప్పకాయల విశ్వంక్ తేజ్, ఇప్పకాయల ఇషాన్ తేజ్‌లకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చెంగిచెర్ల మాజీ ఉప సర్పంచ్ కొత్త రవి గౌడ్ పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇప్పకాయల రాములు సంధ్య దంపతుల కుమారులైన విశ్వంక్ తేజ్ ఐదో తరగతి, ఇషాన్ తేజ్ ఏడో తరగతి చదువుతున్నారు. కోచ్ సయ్యద్ ముక్తార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న ఈ ఇద్దరు చిన్నారులు తెలంగాణ స్కేటింగ్ రంగంలో చిచ్చర పిడుగులుగా గుర్తింపు పొందుతున్నారు.నేపాల్ వేదికగా జరిగే ఈ పోటీల్లో భారత్‌తో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్ దేశాల జట్లు పాల్గొననున్నాయి. ప్రపంచ స్థాయి మెడల్ సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మణ్ నాయక్, ఈదుల రాజు గౌడ్ , మరికంటి అశోక్ రెడ్డి ఫైన్ లిఫ్ట్, డాన్ యుగేందర్, గోల్డ్ రాజు, బుల్లెట్ రమేష్, నారా యణ రావు, దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొని బాల స్కేటర్లను అభినందించారు. ప్రతిభ ఉన్న క్రీడాకారు లకు ప్రభుత్వం సహకారం అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో విశ్వ విజేతలుగా నిలుస్తారని బాలల తల్లిదండ్రులు అభిప్రాయ పడ్డారు. ఇప్పటికే సాధించిన జాతీయ పతకాలే వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయం భవిష్యత్ తరాల యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.

బోడుప్పల్ సర్కిల్ చెంగిచర్ల డివిజన్ కు చెంది బాల స్కేటర్లు విశ్వంక్ తేజ్ , ఇషాన్ తేజ్ ను అభినందిస్తున్న చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్,శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

రోడ్డు భద్రతపై మేడిపల్లి పోలీసుల ప్రత్యేక కార్యక్రమం

మేడిపల్లి, జనవరి 13 ప్రభాతవార్త ;

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఖిఅరైవ్ అలైవ్ఖి అనే కార్యక్రమాన్ని ఉప్పల్ డిపో జోనల్ వర్క్ షాపు ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ వర్క్ షాప్ మేనేజర్ జగన్, మేడిపల్లి తాసిల్దార్ కృష్ణ చైతన్య, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఆసర్ల బీరప్ప, ప్రశాంత్, వివిధ పార్టీల నేతలు, పలు సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ... వాహనదారులు, పాదచారులు, సాధారణ ప్రజలు ట్రాఫిక్ నియమాలను, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్‌ని ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ సూచనలను తప్పకుండా పాటించాలని, అతివేగంతో నిరక్ష్యంతో విలువైన ప్రాణాలను కోల్పోకూడదని సూచించారు. అదేవిధంగా జోనల్ వర్క్ షాప్ మేనేజర్ జగన్ మాట్లాడుతూ .. రోడ్డు ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వల్లనే జరుగుతున్నాయని, ముఖ్యంగా యువకులు ఎక్కువ ప్రమాదాల గురవుతున్నారని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ కుటుంబానికి సురక్షితంగా చేరుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ గమ్యానికి చేరుకోండి, ప్రాణాలతో అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచిస్తూ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్సైలు కృష్ణ గౌడ్ ,నర్సింగ్ రావు యాదవ్ , ట్రాఫిక్ పోలీసులు ,ఉప్పల్ డిపో, చెంగిచెర్ల డిపో డ్రైవర్లు, సిబ్బంది, ఆటో యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్స్, లారీ అడ్డ ప్రతినిధులు డ్రైవర్స్, నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి, తాసిల్దార్ కృష్ణ చైతన్య, జోనల్ వర్క్ షాప్ మేనేజర్ జగన్ తదితరులు

బడంగ్‌పేట్ డిసి త్రిల్లేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఈ-వేస్ట్ సెంటర్లు ఏర్పాటు

సరూర్‌నగర్, జనవరి 13 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో చేపట్టిన స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా డిప్యూటీ కమీషనర్ త్రిల్లేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఈ-వేస్ట్ సెంటర్లు (మాస్ ఎలక్ట్రానిక్ వేస్ట్ క్లీనెస్ సెంటర్లు) ఏర్పాటు చేశారు. సర్కిల్ కిందకు వచ్చే మొత్తం ఆరు డివిజన్లలో వీటిని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయా డివిజన్ల పరిధి కిందకు వచ్చే ప్రజల నుండి ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ వస్తువులను, ఇతర వస్తువులను సిబ్బంది సేకరించారు. నాదర్‌గుల్, ప్రశాంతిహిల్స్, జిల్లెలగూడ, గాయత్రీనగర్, మీర్‌పేట్, బడంగ్‌పేట్, మల్లాపూర్ తదిర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ సెంటర్లను మంగళవారం డిసి త్రిల్లేశ్వర్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా పాడై నిరుపయోగంగా ఉండి ప్రజల ద్వారా సెంటర్లకు చేరిన ఎలక్ట్రానిక్ వస్తువులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిహెచ్ ఎంసి కమీషనర్, జోనల్ కమీషనర్‌ల ఆదేశాల మేరకు ఈ-వేస్ట్ సెంటర్ల ద్వారా వచ్చిన ఎలక్ట్రానిక్ తదితర పరికరాలను తూకం వేసి కాటేదాన్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ విభాగం సీనియర్ అసిస్టెంట్ వంకాయల యాదగిరి, పలువురు వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ జవాన్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-వేస్ట్ కింద సేకరించిన నిరుపయోగ ఎలక్ట్రానిక్ వస్తువులను పరిశీలిస్తున్న బడంగ్‌పేట్ డిసి త్రిల్లేశ్వర్‌రావు

బాలకృష్ణనగర్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

బాలకృష్ణనగర్‌లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి, రాగిడి లక్ష్మారెడ్డి, మహ్మద్ జహంగీర్ తదితరులు

రామంతాపూర్, జనవరి 13 ప్రభాతవార్త : రామంతాపూర్ బాలకృష్ణనగర్‌లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మహ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విధంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. మన సాంప్రదాయాలు కాపాడుతూ పిల్లలకు, నేటి తరానికి మన పండుగలు వాటి గొప్పతనాన్ని గుర్తు చేయాలని సూచించారు. ఈ రంగోలి పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగవల్లలతో అందరిని ఆకట్టుకున్నారు.అనంతరం విజేతలు ప్రథమ బహుమతి యామినికి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి సరితకు రూ.3 వేలు, తృతీయ బహుమతి మేఘనకు రూ 2 వేలు నగదు అందజేశారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సలేషన్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు కె.స్వామి, ముఖ్య సలహాదారుడు పి.మహేశ్వర్ రెడ్డి, కాలనీ నేతలు కాసింగౌడ్, పడిగం నాగేష్, శంకర్, సరిపోద్దిన్, జి స్వామి, జి రాజేష్ యాదవ్, వరుణ్, గోపి, కె.భాగ్యలక్ష్మి, సునీత, నాగలక్ష్మి, స్రవంతి పాల్గొన్నారు.

ఆర్టీసి కాలనీలో సిసి రోడ్డు పనులు : బండారు శ్రీవాణి

ఉప్పల్, జనవరి 13 ప్రభాతవార్త : రామంతపూర్ డివిజన్ లో ఆర్‌టిసి కాలనీలో రూ.35లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ నిధులతో ఈ రోడ్డు పనులు చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు దశలవారిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏఈ శ్వేత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు నాసు సతీష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సామాజిక సేవకుడు విజయరంగ

ఎల్.బి.నగర్, జనవరి 13 ప్రభాతవార్త: స్ఫూర్తి భవన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవకు విశేష కృషిచేసిన డాక్టర్ బి.విజయరంగను ఉత్తమ సామాజిక సేవకుడుగా గుర్తిస్తూ కమిటీ సబ్యులు, అధ్యక్షులు ఆయనను శాలువాతో సన్మానించి అజ్ఞాపికను అందజేశారు. విజయరంగ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు స్వామివివేకానంద జీవిత కథ అంశంపై వ్యాసరచనా పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాల్గొన్న వారికి స్మారక చిహ్నాలు, సాహిత్యంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎం.గౌతమ్‌రావు, మాజీమంత్రి సి.కృష్ణయాదవ్, కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్‌యాదవ్,అధ్యక్షులు ఎం.మధుసూదన్‌యాదవ్, ఉపాధ్యక్షులు మోహన్ నాయుడు, సబ్యులు రాఘవ్, శివ్, ప్రదీప్‌ఖన్నా హాజరై అభినందించారు.

మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి: చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి

ప్రగతి డిగ్రీ కళాశాలలో సుందరంగా రంగవల్లులను తీర్చిదిద్దుతున్న విద్యార్థులు తదితరులు

మలక్ పేట, జనవరి 13, ప్రభాతవార్త :

మన సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవని ప్రతిరూపాలని ప్రగతి డిగ్రీ కళాశాల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.దిల్ షుక్ నగర్ లోని ప్రగతి డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో కళాశాల ప్రిన్సిపల్ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు సాంప్రదాయక దుస్తులను దరించి అందమైన రంగవల్లులను సుందరంగా తీర్చిదిద్దారు. గోరింటాకు, భోగిపళ్లు, పతంగులను ఎగుర వేయుట మొదలగు వేడుకలను ఆనందోత్సాహాల నడుమ సంతోషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు మన పండుగలు వాటి విశిష్టత, ప్రాధాన్యత గురించి అవగాహన కలుగుతుందని వివరించారు. సంస్కృతి, సంప్రదాయాలు మన వారసత్వ సంపద అని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిభందనలు పాటించి ప్రమాదాలను నివారించాలి

ప్రతిజ్ఞ చేస్తున్న ఇన్స్పెక్టర్, ఇతర అధికారులు

హయత్ నగర్, జనవరి 13 ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని ప్రాణాపాయాల నుండి తప్పించుకోవచ్చని నాగోల్ ఇన్స్ పెక్టర్ మక్బుల్ జాని తెలిపారు. రోడ్డు భద్రత (సురక్షిత ప్రయాణం) పై పెద్ద అంబర్పేట డివిజన్ తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రైవింగ్ చేస్తున్నపుడు, రోడ్లపై నడిచేటపుడు సెల్లఫోన్ ఉపయోగించరాదన్నారు. సిగ్నళ్ళు, క్రాస్‌వాక్‌లను పాటించాలని, జీబ్రా క్రాసింగ్‌లను ఉపయోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్లను అనుసరించా లన్నారు. రద్దీగా ఉండే రోడ్లు, అధిక ప్రమాద ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భయపడకుండా బాధితులను తక్షణమే ఆసుపత్రికి తరలించి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవిడి గీతవేణు గోపాల్ రెడ్డి, ఆర్టీఏ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొనారు.

కనుల పండువగా మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం

స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

సైదాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:

సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లోని శ్రీ మల్లిఖార్జున స్వామి జాతరలో భాగంగా సోమవారం శ్రీ బలిజ మేడలా దేవి, శ్రీ గొల్లకేతమ్మ సమేత శ్రీ మల్లన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సైదాబాద్ వాసులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అనంతరం సదరుపటం, అగ్నిగుండాలు, గొలుసు తెంపడం, ఒగ్గుపూజారులకు, శివసత్తులకు సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి వి.ఎన్.వి. సత్యనారాయణ, ఉత్సవ నిర్వాహకులు, పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

జనప్రియహోమ్స్ కాలనీలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

వనస్థలిపురం. జనవరి.13.ప్రభాతవార్త

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట జనప్రియ హోమ్స్ కాలనీ సంక్షేమ సంఘంకాలనీ అధ్యక్షులు సోమ పవన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయ పాలకమండలి మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ హాజరయ్యారు. కాలనీ మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులను వేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం విజేతలకు ఈశ్వరమ్మ యాదవ్, శ్రీ గోదా పద్మావతి సమేత. శ్రీ వెంకటేశ్వర స్వామి